వైద్య శిబిరంలో పాల్గొన్న వాస్విక్ ఫౌండేషన్ ప్రతినిధులు నరేశ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్

'వాస్విక్' ఆధ్వర్యంలో వైద్య శిబిరం

బచ్చన్నపేట, మార్చి 19: సామాజిక సేవే తమ లక్ష్యమని వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేశ్‌కుమార్, వైస్‌చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, బచ్చన్నపేట ఎస్సై సతీశ్ అన్నారు. మంగళవారం మండలంలోని రామచంద్రాపూర్‌లో వాస్విక్ ఫౌండేషన్, హౌజ్ ఆఫ్ హ్యాండ్ వారి సౌజన్యంతో మల్టీ మెగా ఉచిత వైద్య శిబిరం ఆముదాల హనుమారెడ్డి జ్ఞాపకార్థం స్థానిక రైతువేదికలో నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు 560మందికి ఊపిరితిత్తులు, గుండె, శ్వాససంబంధిత వ్యాధులు, బీపీ, షుగర్, జనరల్, దంత, కంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో ఎంతో మందికి చేయూతనిచ్చినట్లు చెప్పారు. ఫౌండేషన్ సభ్యులు నూకల నర్సిరెడ్డి, ఆముదాల భూపాల్‌రెడ్డి, నాయకులు వడ్డేపల్లి మల్లారెడ్డి, ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, శివకుమార్, కనుకయ్య, ఉప్పలపాటి హేమంత్, నాగరాజు, వేలాద్రి, డాక్టర్ కెన్నెడి, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది పెండింగ్ వేతనాలను చెల్లించాలి

వినతిపత్రం అందిస్తున్న జీపీ ఉద్యోగుల సంఘం నాయకులు

దేవరుప్పుల, మార్చి 19 : గ్రామపంచాయతీ సిబ్బందికి ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని జీపీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల పంచాయతీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌కు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, సిబ్బందిని పర్మనెంట్ చేసి వేతనాలు చెల్లించాలని, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వీటిసాధనకు ఈనెల 21న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం మండల అధ్యక్షుడు బస్వ రాంచందర్, కోశాధికారి ఎడవెల్లి వెంకట్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఉప్పుల అయిల య్య, బొందుగుల రమేశ్, చింత రాంచందర్, చింత అశోక్, జోగు ఉప్పలయ్య, బెందెటి పరుశరాములు, సట్ల యాదగిరి ఉన్నారు.

సబ్‌స్టేషన్లను తనిఖీ చేసిన ఎన్‌పీడీసీఎల్ సీఎండీ

స్టేషన్‌ఘన్‌పూర్ : సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

రఘునాథపల్లి / స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి 19 : రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను, స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్‌రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ అందిస్తూ ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని అన్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా గ్రామ పంచాయతీ బోర్లకు నాణ్యమైన విద్యుత్ అందించి ప్రజల దాహార్తిని తీర్చాలన్నారు. ఘన్‌పూర్ డివిజన్‌లో అద్దె భవనాల్లో విధులు నిర్వర్తిస్తున్న కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణానికి కృషిచేస్తానని తెలిపారు. రఘునాథపల్లిలో ఎస్ఈ వేణుమాధవ్, జనగామ డీఈలు, ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు. తాటికొండలో జనగామ ఎస్ఈ వేణుమాధవ్, స్టేషన్‌ఘన్‌పూర్ డీఈ హుస్సేన్‌నాయక్, విజయ్‌కుమార్, ఈడీఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **PAMU JYOTHI, W/o. PAMU SRINIVASU,** R/o. H.No. 2-1-666, Gopalapur Cross Road, Vidyaranyapuri Hanumakonda- 506009, changed my name as **RAPOLU JYOTHI, W/o. PAMU SRINIVASU.** Hence forth I shall be called as **RAPOLU JYOTHI, W/o. PAMU SRINIVASU** for all the Purpose.
NTW-14312

CHANGE OF NAME

★I, **DASARI MADHAVI** (Old Name), R/o. H.No. 1-7-105/2, Revenue Colony, Subedari, Hanam konda. 506001, Have changed my Name as **PONUGOTI MADHAVI** (New Name) for all purpose.
NTW-14313

ఉచిత వైద్య శిబిరం

★మార్చి 22, 23 శుక్ర, శనివారం ఉచితంగా డెంటల్ OP చూడబడును. ఉచితంగా డెంటల్ మందులు ఇవ్వబడును. యోగనంద హాస్పిటల్, DLR గార్డెన్ ప్రక్కన, ములుగు. సెల్: 7901234546.
NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

చోరీ కేసులో నలుగురి అరెస్ట్

రెండు ఆటోలు, రెండు బైక్‌లు స్వాధీనం

జనగామ చౌరస్తా, మార్చి 19 : జనగామ పట్టణంలో నాలుగు రోజుల క్రితం రెండు ఆటోల చోరీ కేసులో నలుగురు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రెండు ఆటోలు, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అర్బన్ సీఐ ఎల్ రఘుపతిరెడ్డి మంగళవారం వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ లంగర్ హౌస్ ఏరియాకు చెందిన ఆటోడ్రైవర్ సయ్యద్ ఇమ్రాన్, ఫలక్‌నుమాకు చెందిన ఫిరోజ్ అలీఖాన్, రాజేంద్ర నగర్‌కు చెందిన మహ్మద్ అజారుద్దీన్, బాబర్ కలిసి నాలుగు రోజుల్లో రెండు సార్లు అర్ధరాత్రి సమయంలో జనగామ బస్టాండ్ పక్క వీధిలో రెండు బజాజ్ ఆటోలను చోరీ చేశారు. పెంబర్తి వై జంక్షన్ సమీపంలోని ప్రాంతంలో దాచిపెట్టి హైదరాబాద్‌కు వెళ్లారు. మంగళవారం సాయంత్రం వారు గతంలో చోరీ చేసిన రెండు బైక్‌లపై వచ్చి, దాచిపెట్టిన రెండు ఆటోలను వరంగల్‌కు తీసుకెళ్లి విక్రయించాలనుకొని పెంబర్తి వై జంక్షన్‌కు చేరుకున్నారు. అక్కడ వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా జనగామ అర్బన్ పోలీసులు పట్టుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐతో పాటు ఎస్సై ఎం.భరత్, ఏఎస్సై శంకర్, కానిస్టేబుల్ కరుణాకర్‌ను వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం, ఏసీపీ దామోదర్‌రెడ్డి అభినందించారు.

కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి బాల్‌రెడ్డికి సన్మానం

బచ్చన్నపేట, మార్చి 19 : కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జిగా ఇటీవల నియమితులైన నూకల బాల్‌రెడ్డిని మంగళవారం తమ్మడపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ రెడ్డి సహా పలువురు నేతలు ఘనంగా సన్మానించారు. బాల్‌రెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు దొమ్మాట చందు, అబ్బసాని కుమారస్వామి, పయ్యావుల రాజయ్య, అశోక్ పాల్గొన్నారు.

అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలి

- రూ.50వేల పైగా తీసుకెళ్తే రశీదు ఉండాలి
- జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్‌బాషా
- బ్యాంకర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రింటర్స్‌తో సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్ బాషా, పక్కన అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

జనగామ చౌరస్తా, మార్చి 19 : పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో భాగంగా జిల్లాలోని బ్యాంకుల ద్వారా జరిగే అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ తోపాటు బ్యాంకర్లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.50వేల నుంచి రూ.10లక్షల మధ్య నగదు లావాదేవీలు జరిగితే సంబంధిత రశీదు ఖాతాదారుల వద్ద ఉండాలని సూచించారు. రూ.10లక్షలకన్నా ఎక్కువ లావాదేవీలు ఉంటే ఆదాయ పన్ను (ఐటీ)శాఖ పరిధిలోకి వెళ్తుందని పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 86 ఏటీఎంలు ఉన్నాయని, వాటిలో డబ్బులు నింపేందుకు వచ్చే సెక్యూరిటీ వ్యాన్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. ఏజెన్సీలు పెద్ద మొత్తంలో డబ్బు తరలించాలంటే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నుంచి అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. లాకర్స్‌లో ఉన్న బంగారాన్ని పర్యవేక్షించి, క్యాష్ జనరేట్ చేయడానికి క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించాలని సూచించారు. రోజూ నగదు డిపాజిట్ చేసే వాహనాల నంబర్లను తనిఖీ చేయాలన్నారు. నగదు డిపాజిట్ వివరాలను నమోదు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష

జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్ బాషా మంగళవారం రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. కోడ్ ఉల్లంఘనలు, ఘటనలు జరిగినా సీ-విజిల్ యాప్‌లో రిపోర్ట్ చేయాలన్నారు. పబ్లిక్ అండ్ ప్రైవేట్ స్థలాల్లో సమావేశాలు నిర్వహించాలన్నా, గోడలపై ప్రచార రాతలు రాయాలన్నా, ఫ్లెక్సీలు, లౌడ్ స్పీకర్లు ఉపయోగించాలన్నా సువిధా పోర్టల్ ద్వారా రాజకీయ పార్టీల ప్రతినిధులు అనుమతి తప్పనిసరిగా పొందాలని పేర్కొన్నారు. జిల్లాలో 18ఏళ్లు పైబడిన యువతీయువకులు వచ్చే నెల ఏప్రిల్ 15వరకు ఫారం-6తో ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. 85ఏళ్లు పైబడిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసేందుకు 12-డీ ఫారంతో ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రార్థన మందిరాలు ఉన్నచోట ఎన్నికల ప్రచారం నిర్వహించొద్దన్నారు. అనంతరం జిల్లాలోని ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్ యజమానులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల పోస్టర్లు, కరపత్రాలు, ఫ్లెక్సీలు, యాడ్స్‌పై ప్రచురణకర్తల పేరు, అడ్రస్ లేకుండా ప్రింట్ చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఎల్డీఎం శ్రీధర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, రాజకీయపార్టీల ప్రతినిధులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

వేసవి యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

జనగామ చౌరస్తా : వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తోపాటు ఎంపీడీవోలు, ఎంపీవోలతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త సీజన్ ప్రారంభమవుతున్నందున ఉపాధిహామీ కూలీ పనులకు రూ.200 సగటు కూలి నిర్ణయించాలన్నారు. వచ్చే 10రోజుల్లోగా ఈజీఎస్ పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. మండలాలవారీగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులతోపాటు పూడికలు తీయించి, బావులు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. జిల్లాలో ఐహెచ్‌హెచ్ఎల్ కింద పెండింగ్‌లో ఉన్న 1,127 మరుగుదొడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇంటి, నల్లా పన్నులు 96శాతం వసూలయ్యాయని తెలిపారు. ఈనెల 24లోగా వందశాతం వసూళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర షాపుల యజమానులు ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాలని సూచించారు. లేదంటే చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ'ల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి తరగతి నుంచి ముగ్గురు అమ్మలు 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల్లో' ఉంటారని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.25వేల వరకు టెండర్లు లేకుండా స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని, రూ.25వేల నుంచి రూ.లక్ష వరకు చేసే పనులకు ఎంపీడీవోలు ఆమోదం తెలుపవచ్చని పేర్కొన్నారు. అనంతరం పోషణ్ పక్వాడా కరపత్రాన్ని ఐసీడీఎస్ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 9నుంచి 23వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోషణ్ పక్వాడా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డీపీవో రంగాచారి, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీడబ్ల్యూవో జయంతి, డీఆర్డీవో మొగులప్ప పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

- అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్
- సెక్టోరియల్ అధికారులతో సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

పాలకుర్తి రూరల్, మార్చి 19 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నియోజకవర్గంలోని సెక్టోరియల్ అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ (ఏఆర్‌వో) మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంప్‌లు, విద్యుత్, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి కోసం బోర్లు వేయించాలన్నారు. 85ఏళ్లు పైబడిన వారికి ఇంటి వద్దే ఓట్లు వేసే ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. గ్రామాల్లో వారిని గుర్తించి ఫారాలను అందజేయాలని బూత్ లెవల్ అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఈవీఎంలు, సీ విజల్ యాప్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తహసీల్దార్లు టీ వెంకటేశం, ఆంజయ్య, శ్రీనివాస్, సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, డీటీలు రామారావు, వేణుగోపాల్‌రెడ్డి, డీఈలు శ్రీకాంత్‌శర్మ, ధర్మేందర్, చారి, జీవన్‌కుమార్, కే సంధ్యారాణి, ప్రశాంతి, వినోద్‌కుమార్, హుస్సేన్, మహేందర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల చేతుల్లో మహిళల ఆరోగ్యం


తిమ్మంపేటలో మాట్లాడుతున్న జడ్పీటీసీ బేబీ శ్రీనివాస్

జఫర్‌గఢ్, మార్చి 19 : అంగన్‌వాడీల చేతుల్లోనే మహిళల ఆరోగ్యం ఉందని జడ్పీటీసీ ఇల్లందుల బేబీశ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ పక్షోత్సవంలో భాగంగా మండలంలోని తిమ్మంపేట, సాగరం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో జడ్పీటీసీ ఇల్లందుల బేబీశ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు ప్రతి నెలా పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపారు. తిమ్మంపేటలో సూపర్‌వైజర్లు సుజాత, తాటికొండ అనిత, అంగన్‌వాడీ టీచర్లు రాణి, నర్మద, శాంత, సాగరంలో అంగన్‌వాడీ టీచర్లు విజయరాణి, నిర్మల పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పోషకాహారంపై అవగాహన

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 19 : ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉపాధిహామీ కూలీలు, వ్యవసాయ కూలీలకు పోషకాహారంపై అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. సీజన్ వారీగా లభించే పండ్లు, కూరగాయలు, ఆకు కూరలతోపాటు చిరు ధాన్యాలు, మొలకలు తినాలని, పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు. అంగన్‌వాడీ టీచర్లు మునిగాల రాణి, మునిగాల ప్రభ, చింత స్వరూప, గాదె సునిత, మారేడుపాక రాణి, రడపాక మాధవి, కే సరోజ, నక్క లలిత, ఆర్ భవాని పాల్గొన్నారు.

చిన్నపెండ్యాలలో వాహన తనిఖీలు

చిల్పూరు, మార్చి 19 : మండల కేంద్రంలోని చిన్నపెండ్యాలలో మంగళవారం ఎస్సై ముత్యం రాజేందర్ వాహనాల తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్ నేపథ్యంలో రూ.50వేల కంటే ఎక్కువ నగదుతో ప్రయాణిస్తే సీజ్ చేస్తామని చెప్పారు. కాగా, చిల్పూరు నుంచి చిన్నపెండ్యాల వైపు వస్తున్న బొమ్మిశెట్టి ఎల్లయ్య, ఒర్సు సాంబరాజు చిన్నపెండ్యాల నుంచి చిల్పూరు వెళ్తున్న క్రమంలో ఎదురెదురుగా బైక్‌లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం ఎంజీఎం దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

అంగన్‌వాడీల్లో పోషణ సంబురాలు

కోలుకొండలో పోషణ ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

దేవరుప్పుల, మార్చి 19: అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్షోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం పోషణ సంబురాలు నిర్వహించారు. మండలంలోని చినమడూరు సెక్టార్‌లోని కోలుకొండ, చినమడూరు, సింగరాజుపల్లి, నల్లకుంట తండా, అప్పిరెడ్డిపల్లి, ధరావత్‌తండా, ధర్మాపురం, బోడ దేశ్యాతండా అంగన్‌వాడీ సెంటర్లలో సూపర్‌వైజర్లు శ్రీదేవి, అన్వరున్నిసాబేగం పాల్గొని పోషణ్ పక్షోత్సవాల ప్రాముఖ్యత వివరించారు. ఆరోగ్యమైన జీవితానికి పోషక విలువతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు ప్రతిజ్ఞ చేయించారు. కూరగాయలు, పండ్లు, ఆకుకూరలను ప్రదర్శించారు. గర్భిణులు, బాలింతలకు మెడిటేషన్ చేయించారు. ఆటపాటలతో సంబురాలు జరుపుకున్నారు. పల్లె దవాఖాన వైద్యులు శిరీష, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, విజయబాయి, సరిత, రజిత, విజయ, శ్రీలత హాజరయ్యారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శ్రీరామ్

శ్రీరామ్‌ను సన్మానిస్తున్న ఝాన్సీరెడ్డి

దేవరుప్పుల, మార్చి 19 : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నీర్మాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్‌ను మంగళవారం ప్రకటించారు. ఎమ్మెల్యే తొర్రూరు క్యాంపు కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి శ్రీరామ్‌ను పార్టీ మండల అధ్యక్షుడిగా ప్రకటించి సన్మానించారు. ఇన్నాళ్లు అధ్యక్షుడిగా ఉన్న దేవరుప్పులకు చెందిన పెద్ది కృష్ణమూర్తిని తొలగించి ఆ స్థానంలో శ్రీరామ్‌ను నియమించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు మామిడాల తిరుపతిరెడ్డి, వంగాల మల్లారెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు ఉప్పుల సురేష్‌బాబు, మండల నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండు కృష్ణ, మండల బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేశ్, ఈదునూరి రాంచంద్రారెడ్డి, ఆవుల సురంజన్‌రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడు ఇనుమలు నాగరాజు, వరికెల రతన్, బోనగిరి యాకస్వామి, పెండ్లి సోమిరెడ్డి, ఉప్పుల ఉప్పలయ్య ఉన్నారు. కాగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పెద్ది కృష్ణమూర్తిని తొలగించి నల్ల శ్రీరాములుకు ఇవ్వడంపై కృష్ణమూర్తి వర్గం దేవరుప్పుల జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు.

మల్లు స్వరాజ్యం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఉద్యమాల హరివిల్లు మల్లు స్వరాజ్యం

పాలకుర్తి, మార్చి 19 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, ఉద్యమాల హరివిల్లు మల్లు స్వరాజ్యం అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, మండల నాయకుడు సోమసత్యం తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె ముఖ్యభూమిక పోషించారని తెలిపారు. సీఐటీయూ నాయకులు రాచర్ల రాజు, మైబు, అబ్బాస్, ఉప్పలయ్య, సారయ్య, మంజుల పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యంకు ఘన నివాళి

జనగామ చౌరస్తా : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి మంగళవారం సీపీఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మల్లు స్వరాజ్యం చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సాంబరాజు యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం ముఖ్య భూమిక పోషించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్, సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, చుంచు విజేందర్, కల్యాణం లింగం, వెంకటమల్లయ్య, సురేశ్, మైవెల్లి, వరలక్ష్మి, అంజమ్మ, యాదలక్ష్మి, యాదగిరి పాల్గొన్నారు.

జీరో కరెంట్ బిల్లు కోసం పత్రాలు ఇవ్వాలి

బచ్చన్నపేట, మార్చి 19 : జీరో కరెంటు బిల్లు రానివారందరూ తమ గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సంబంధిత పత్రాలు ఇవ్వాలని ఎంపీడీవో రఘురామకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జీరో కరెంట్ బిల్లు రాని వారు ఆధార్‌కార్డు, కరెంటుబిల్లు, ప్రజాపాలన దరఖాస్తు రశీదు, రేషన్‌కార్డు జిరాక్స్‌లను పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని చెప్పారు. వారు వెంటనే అప్‌లోడ్ చేస్తారని తెలిపారు. ప్రజలు ఎంపీడీవో కార్యాలయానికి రావద్దని సూచించారు.

నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

జనగామ చౌరస్తా, మార్చి 19 : నాయీబ్రాహ్మణుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నాయీబ్రాహ్మణ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు జిల్లెల గణేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘం జిల్లా నాయకులు అవినాశ్, శ్రీరాం, లక్ష్మినారాయణ, ప్రభాకర్, వీరస్వామి, వెంకటస్వామి, శ్రీనివాస్, రవి, కుమార్, కిష్టయ్య పాల్గొన్నారు.

నష్కల్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కడియం

బాధిత కుటుంబాలకు కడియం పరామర్శ

చిల్పూరు, మార్చి 19: మండలంలోని నష్కల్, చిల్పూరుకు చెందిన సిరికొండ నర్సయ్య, అరూరి మల్లయ్య, వడి కొమురయ్య, వడి కొమురమ్మ అనారోగ్యంతో మృతిచెందగా పార్థివదేహాలపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాల ఉంచి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నష్కల్ మాజీ సర్పంచులు